

# లోకంతీరు

సామాజిక, రాజకీయ దిన పత్రిక

నిజామాబాద్ కామారెడ్డి

నిజామాబాద్, కామారెడ్డి | సంపుటి : 06 | సోమవారం | 29-07-2024 | పేజీలు : 04 | వెల : 03.00


## ఒలింపిక్స్ షూటింగ్ లో

### కాంస్యం పతకం నెగ్గిన

### తొలి భారతీయ మహిళా షూటర్






**హైదరాబాద్ , జులై 28 ( లోకంతీరు ) :** పారిస్ ఒలింపిక్స్ 2024లో భారత్‌కు తొలి పతకాన్ని అందించిన యువ షూటర్ మనుభాకర్‌పై దేశవ్యాప్తంగా ప్రశంసల వెల్లువ కురుస్తోంది. ఒలింపిక్స్ షూటింగ్ కేటగిరిలో పతకం సాధించిన తొలి భారతీయ మహిళగా సైతం ఆమె రికార్డు సృష్టించడంతో పెద్దఎత్తున అభినందనలు వస్తున్నాయి."నేను భగవద్గీత చదివాను. మనం విధితో పోరాడలేము. ఫలితాన్ని మీరు నియంత్రించలేరు. 'కర్మపై దృష్టి పెట్టండి, కర్మ ఫలితంపై కాదు.' అన్న శ్రీకృష్ణుడు మాటలను మాత్రమే ఆచరణలో పెట్టా. అదే నన్ను గెలిపించింది" అన్నారు మను.



"టోక్యో తర్వాత నేను చాలా నిరాశకు గురయ్యాను. దాన్ని అధిగమించడానికి నాకు చాలా సమయం పట్టింది. కాంస్యం గెలిచినందుకు ఆనందంగా ఉంది. దీన్ని గొప్పగా భావిస్తున్నాను. ఈ పతకం రావడానికి దేశానికి చాలా కాలం పట్టింది. ఈ సారి మరింత ప్రదర్శన కనపరుస్తా"నన్నారు.

"ప్రతిసారీ నేను చాలా కష్టపడుతున్నాను. నా స్నేహితులు, బంధువులు శ్రేయోభిలాషులు నన్ను ఎంతగానో ప్రోత్సహించారు. నా కోచ్ జస్పాల్ సర్, నా స్పాన్సర్‌లు వా+రు కి నేను ధన్యవాదాలు చెప్పాలనుకుంటున్నాను." అని పేర్కొన్నారు మనుభాకర్. ఎయిర్ పిస్టల్ విభాగంలో కొరియన్లు జిన్ యే ఓహ్ 243.2 పాయింట్లతో స్వర్ణాన్ని , కిమ్ యెజీ 241.3తో రజతం కైవసం చేసుకున్నారు. భారత్ చివరిసారిగా 2012లో షూటింగ్‌లో ఒలింపిక్ పతకం సాధించింది.

## కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక

### తెలంగాణ రాష్ట్రంలో

### శాంతిభద్రతలు పూర్తిగా గాడి తప్పాయి.

**హైదరాబాద్ , జులై 28 ( లోకంతీరు ) :** రాష్ట్రంలో యథేచ్ఛగా హత్యలు జరుగుతున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టయినా లేదు. శాంతిభద్రతల నిర్వహణలో ప్రభుత్వం,పోలీసులు విఫలయ్యారని ఫైర్ అయిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శాంతిభద్రతలు పూర్తిగా గాడి తప్పాయి. 8 నెలల్లో 500 హత్యలు జరిగాయని నేను అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ప్రశ్నించిన మర్నాడే హైదరాబాద్‌లో రెండు హత్యలు జరగడం తీవ్ర దిగ్భ్రాంతి కలిగిస్తున్నది. హెూం మంత్రిత్వ శాఖను కూడా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి గారు రాష్ట్రంలో జరుగుతున్న నేరాలపై ఇంతవరకు పోలీసులతో సమీక్ష నిర్వహించలేదు. హత్యలు, అత్యాచారాలు యథేచ్ఛగా




2


## జైపాల్ రెడ్డి విగ్రహావిష్కరణ సభలో

### సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగం


4


## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### తెలంగాణలో రైతులకు చెప్పిన శుభవార్త

**హైదరాబాద్ , జులై 28 ( లోకంతీరు ) :** తెలంగాణలో రైతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. రెండో విడత రుణమాఫీ ప్రక్రియను జులై 31లోపు పూర్తి చేస్తామని ప్రకటించారు.ఆదివారం కల్వకుర్తి బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తమ ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందన్నారు. అందులో ఒకటైన రైతు రుణమాఫీని దశల వారీగా అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే రూ.లక్ష లోపు ఉన్న రుణాలను మాఫీ చేశామని, రెండో దశ రుణమాఫీ రూ.1.5 లక్షలు జులై 31 లోగా అమలు చేస్తామన్నారు. ఆగస్టు 2 నుంచి 14 వరకు తాను విదేశీ పర్యటనకు వెళ్తన్నాని, తిరిగి రాగానే ఆగస్టు నెలలో రూ.2 లక్షల రుణమాఫీ ప్రక్రియను పూర్తి చేస్తామన్నారు



## ఊర పండగ ఔన్నత్యాన్ని

### ఇందూరు సంస్కృతి సాంప్రదాయాలను అద్దం పట్టేలా

### ఆడియో ఆవిష్కరణ......

- పాటను కర్క రమేష్ రచించి పాడడం అభినందనీయం..
- సర్వ సమాజ్ జరిపే గొప్ప పండుగ..



**నిజామాబాద్ అర్బన్ , జులై 28 ( లోకంతీరు ) :** ఊర పండగ ఔన్నత్యాన్ని, ఇందూరు సంస్కృతి సాంప్రదాయాలను అద్దం పట్టేలా ఊర పండగ పాటను కర్క రమేష్ రచించి పాడడం అభినందనీయం అని సర్వసమాజ్ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ. అన్నారు. శనివారం సిర్ణపల్లి గడిలో బోనం ఎత్తింది తల్లి చూడు.. బోనం తీసింది చెల్లి చూడు..!!

బోనం ఎత్తింది అమ్మ చూడు.. బోనం తీసే పెద్దమ్మ చూడు. "ఊర పండగ ఊరంతా పండగ" అనే ఆడియో పాటను కర్క రమేష్ రచించి గానం చేయగా, సహ గాయకులు మహేందర్, సింగరాయి పల్లి సాయిలు. చిట్టి బాబు.కోరస్ గణేష్, గోపాల్, సంగీతం మాడ బోయి ఆంజనేయులు


3


## మొక్కలు నాటారు రక్షణ మరిచారు...?

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి , జూలై 28 ( లోకంతీరు ) :** గాంధారి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నుండి దుర్గా నగర్ వరకు దాదాపు 1.5 కిలోమీటర్ల మేర డివైడర్ను నిర్మించడం జరిగింది. ఈ డివైడర్ కు సెంట్రల్ లైటింగ్ తో పాటు రెండు రోజుల క్రితము మండల అధికారులు దాదాపు 200 మొక్కలను నాటడం జరిగింది. ఇంతవరకు బాగానే ఉంది. కానీ నాటిన మొక్కలకు రక్షణ లేక మేకలు మేస్తున్నాయి. ప్రజాధనంతో నాటిన మొక్కలకు రక్షణ కల్పించాలని స్థానికులు కోరుకుంటున్నారు.




www.lokamteeru.com RNI No. TEL/TEL/22018/76342 Editor : Byagal Srinivas Office Address : Chandra Shekar Colony , Nizambadad -503002 Contact :9346893368

లోకంతీరు

నిజామాబాద్ కామారెడ్డి

పేజి–2

నిజామాబాద్, కామారెడ్డి | సంపుటి : 06 | సోమవారం | 29-07-2024 | పేజీలు : 04 | వెల : 03.00

# నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం

**– ఎంపీడీవో రాజ శ్రీనివాస్ ఇన్నోవేషన్స్ పై అవగాహన కార్యక్రమంలో**
**– " ఆసు యంత్రాన్ని" కనిపెట్టిన మల్లేష్**




వేల్పూర్, జులై 28 ( లోకంతీరు ) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆవిష్కరణలు (ఇన్నోవేషన్స్) కు ప్రోత్సాహం అందించడమే లక్ష్యంతోని అన్ని మండల కేంద్రాల్లో ఈ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని అందులో భాగంగానే ఈరోజు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపీడీవో రాజ శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం కమ్మర్పల్లి మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఇన్నోవేషన్స్ పై అవగాహన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఇన్నోవేషన్ సెల్ కోఆర్డినేటర్ సందీప్ రాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు రైతులకు విద్యార్థులకు ఉపయోగపడే నూతన ఆవిష్కరణలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించడమే లక్ష్యంగా ఇన్నోవేషన్ సెల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా నలుమూలల్లో ఉన్న అన్ని గ్రామాల ప్రజలకు ఈ కార్యక్రమం పై పంచాయితీ కార్యదర్శులు మిగతా అన్ని ప్రభుత్వ శాఖల సిబ్బంది అవగాహన కల్పించాలని సూచించారు.

3

# కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణ రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా గాడి తప్పాయి.

( పేజి తరువాయి )

జరుగుతున్నా ప్రభుత్వానికి, పోలీసులకు చీమ కుట్టినట్టయినా లేదు. ప్రజల మానప్రాణాలను రక్షించాల్సిన బాధ్యతను పూర్తిగా విస్మరించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యాల్లో లా అండ్ ఆర్డర్ లేకపోవడం బాధాకరం. శాంతి భద్రతల నిర్వహణలో సీఎం, పోలీసులు పూర్తిగా విఫలయ్యారని చెప్పడానికి రోజురోజుకూ పెరుగుతున్న నేరాలే నిదర్శం. ప్రభుత్వం ఇప్పటికైనా నిద్ర మేల్కొని వెంటనే శాంతిభద్రతలను పునరుద్ధరించాలి. గత పదేళ్లలో హైదరాబాద్ సహా తెలంగాణ నెలకొల్పిన శాంతి భద్రతల కారణంగా వేల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయి.

ఈరోజు ఇలాంటి పరిస్థితులు చూస్తే రాష్ట్ర ప్రతిష్టతో పాటు హైదరాబాద్ ప్రతిష్ట కూడా దెబ్బతినే అవకాశం ఉంది. ఫలితంగా రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులపై ప్రభావం పడుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను. సంఘ విద్రోహశక్తులపై ఉక్కుపాదం మోపాల్సిన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఏమాత్రం సరికాదు. సీఎం రాజకీయాలకు అతీతంగా స్పందించి, రాష్ట్రంలో ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పడంపై దృష్టి సారించాలని కోరుతున్నాను.

# క్రెడా సంఘం ఆధ్వర్యంలో మైసమ్మ పండుగ





కామారెడ్డి జిల్లా, జూలై 28 (లోకంతీరు) : కామారెడ్డి పట్టణంలో కామారెడ్డి రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ అసోసియేషన్ (క్రెడా) ఆధ్వర్యంలో ఆదివారం మైసమ్మ పండుగ జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వనిత రవి, క్రెడా సంఘం అధ్యక్షులు పిట్ల రాములు, సెక్రటరీ సత్యం, కోశాధికారి కొత్త బీమ్ రాజ్, ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు, దేవసేన, సలహాదారులు పిట్ల శ్రీనివాస్ రెడ్డి, బాల్ రెడ్డి, డైరెక్టర్లు సభ్యులు పాల్గొన్నారు.

# మన భూమి మన హక్కు ...

## ఓట్లు మనవి సీట్లు వాల్లయ్...

**– భూ పోరాటంలో భాగంగా బడుగు బలహీన వర్గాలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న అబ్బగోని అశోక్ గౌడ్..**

నిజామాబాద్, జూలై 28 ( లోకంతీరు ) : నిజామాబాద్ జిల్లాలోని న్యూ అంబేద్కర్ భవన్లో చేపట్టిన భూ సదస్సుకు ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి జస్టిస్ చంద్రకుమార్ మరియు గౌరవ అతిథిగా విచ్చేసినటువంటి బహుజన లెఫ్ట్ ఫ్రంట్ చైర్మన్ నల్ల సూర్యప్రకాష్ , బహుజన లెఫ్ట్ ఫ్రంట్ వర్గం ప్రెసిడెంట్ దండి వెంకట్ గారి ఆధ్వర్యంలో , బహుజన లెఫ్ట్ పార్టీ నిజాంబాద్ జిల్లా అధ్యక్షురాలు సబ్బని లత ఈ యొక్క భూ సదస్సు




సభాధ్యక్షులుగా ఈ యొక్క మహాసభకు హాజరు కావడం జరిగింది..ఈ యొక్క సభను ఉద్దేశించి బహుజన లెఫ్ట్ పార్టీ నాయకులు, బీసీ ఉద్యమ నాయకులు అబ్బ గోని అశోక్ గౌడ్ మాట్లాడుతూ... భూ పోరాటంలో భాగంగా అందరూ కలిసి పోరాడాలని, పిలుపునిచ్చారు.పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్ళ తప్ప అని తెలియజేశారు.

మన భూమి మన హక్కు ..

తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్నటువంటి బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం రావాలంటే తమ ఓటును తమ నాయకులకు వేసుకోవాలని ఆయన తెలియజేశారు. రాబోయే స్థానిక ఎన్నికలకు అందరూ సిద్ధంగా ఉండాలని , నిజామాబాద్ అడ్డ ఉద్యమాల గడ్డ అని ఇక్కడ నుండి శంఖారావం పూరిస్తున్నామని అబ్బగొని అశోక్ గౌడ్ తెలియజేశారు. కామారెడ్డి లో అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు ఇచ్చిన మాట బీసీలకు స్థానిక ఎన్నికలు 42 శాతం ప్రకటిస్తామని తెలియజేశారని , కులగణన జరిపించిన తర్వాతే స్థానిక ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. బహుజన లెఫ్ట్ పార్టీ నాయకులు రాష్ట్రంలో ఎమ్మెల్యేలు ఎంపీలు గాని ఉంటే మన పనులు సులభంగా అయ్యేటివని చెప్పుకొచ్చారు.

ఓట్లు మనవి సీట్లు వాల్లయ్..

రాష్ట్రంలోనే అత్యధిక జనాభా కలిగినటువంటి బడుగు బలహీన

3

# సౌదీలో కామారెడ్డి జిల్లా వాసి మృతి

**– ఇరవై రోజులకు స్వగ్రామం చేరిన మృతదేహం**

కామారెడ్డి జిల్లా, జూలై 28 ( లోకంతీరు ) : కామారెడ్డి జిల్లాలోని రాజంపేట మండలం ఆర్గొండ గ్రామానికి చెందిన కొర్వోల్ శ్యామయ్య బతుకు దేరువు కోసం సౌదీ అరేబియా లోని రియాద్ ప్రాంతానికి ఈ నెల 05 తేదీన వెళ్లారు. తేదీ: 07-07-2024 రోజున ఆరోగ్యం బాగా లేకపోతే తోటివారు ఆసుపత్రికి తీసుకువెళ్లారు. తేదీ : 08- 07- 2024 రోజున ఆరోగ్యం క్షీణించి మరణించాడు. రెండు రోజుల తరువాత గ్రామానికి చెందిన గంగయ్యకు ఆర్గొండ నుండి శ్యామయ్య సౌదీ అరేబియా వచ్చాడు ఇంటికి ఫోన్ చేయడం లేదని తెలిపారు. గంగయ్యను శ్యామయ్య ఇంటి వారు ప్రాధేయపడి, దయచేసి వాళ్ళ కంపెనీకి వెళ్లి కనుక్కోమని గంగయ్య కు తెలిపారు. గంగయ్య వాళ్ళ కంపెనీకి వెళ్లి తెలుసుకోగా అతని ఆరోగ్యం బాగా లేక ఆసుపత్రిలో చేర్పించమన్నారు. గంగయ్య



ఆసుపత్రికి వెళ్లి చూసేసరికి శ్యామయ్య మరణించాడని ఆసుపత్రి సిబ్బంది తెలిపారు. గంగయ్య సౌదీ అరేబియా లోని రియాద్ లో ఉన్న (జి డబ్ల్యు ఏ సి) గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక సంస్థ సభ్యుడు మహమ్మద్ ఫరూక్ కు తెలిపారు. మహమ్మద్ ఫారూఖ్ శ్యామయ్య మృతదేహాన్ని ఇంటికి పంపించేందుకు పూర్తి భాద్యతలు తీసుకొని, శ్యామయ్య కంపెనీ వాళ్లతో, ఇండియన్ ఎంబీసీ తో మాట్లాడి సరియైన ధ్రువ పత్రాలు తయారు చేసి అతని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు వెంకట్ రెడ్డి, ప్రణీత్ రెడ్డి, రవి, సల్మాన్ ధ్రువ పత్రాలు సేకరించి ఇండియన్ ఎంబసీ మరియు కంపెనీ సహకారంతో, మృతదేహాన్ని శనివారం ఆర్గొండ గ్రామానికి చేర్చారు. హైదరాబాద్ విమానాశ్రయం నుండి ఇంటి వరకు ఉచిత అంబులెన్స్ సౌకర్యము కల్పించిన ఎన్ ఆర్ ఐ కార్యాలయ అధికారి చిట్టిబాబుకు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం వెంటనే 500 కోట్లతో ఎన్ ఆర్ ఐ పాలసీ అమలు చేసి గల్ఫ్ దేశాల్లో చనిపోయిన కార్మికుల కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని కోరుకుంటున్నామన్నారు. ఇంటికి పెద్ద దిక్కును కోల్పోయి రోడ్డున పడ్డామని కుటుంబ సభ్యులు భోరున విలపించారు.

# ప్రభుత్వం వసతి గృహాల పై చిన్నచూపు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి , జూలై 28 ( లోకంతీరు ) : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కామరెడ్డి శాఖ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా హాస్టల్ కన్వీనర్ ఖలీల్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ హాస్టల్లో సరైన వసతులు లేక మెనూ ప్రకారం భోజనం అందక విద్యార్థుల అవస్థలు పడుతున్నారు రాష్ట్ర ప్రభుత్వం పేరుకుమాత్రాన సన్న బియ్యం అందిస్తున్నామని చెప్పిండు హాస్టల్లో పాలిష్ చేసిన బియ్యం ఇస్తున్న కనీస ప్రహరీ గోడలు లేక సరైనటువంటి వస్తువులు లేక తగిన రూమ్స్ లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు ఇది ఇలా ఉంటే హాస్టల్ వార్డెన్లు మాత్రం సమయపాలన పాటించకుండా వాళ్ళ ఇష్టం వచ్చినప్పుడు రావడం వెళ్ళడం విద్యార్థులు అందుబాటులో లేకపోవడం



కామారెడ్డి జిల్లాలో వార్డెన్ల తీరు ఇది ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారం భోజనం పెట్టనట్టు పెట్టినటువంటి పరిస్థితి వార్డెన్ లదీ వెంటనే జిల్లాలో ఉన్నటువంటి హాస్టల్ సమస్యలను నెరవేర్చాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది.

# మోతే గ్రామంలో సీడ్ బాల్స్ తయారుచేసిన ఎన్ జి ఓ సంస్థ




కామారెడ్డి జిల్లా , జూలై 28 ( లోకంతీరు ) : కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సెవెన్ హార్ట్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రెండవ విడత సీడ్ బాల్స్ లింగంపేట మండలం మోతే గ్రామంలో తయారు చేసారు. ఎన్ జి ఓ ఫౌండర్ జీవన్ నాయక్ ఆదేశాల మేరకు రెండవ విడత సీడ్ బాల్స్ ను తయారు చేయడం జరిగిందని కోఆర్డినేటర్ పవన్ కళ్యాణ్ తెలిపారు. మొదటి విడతలో భాగంగా తయారుచేసిన సీడ్ బాల్స్ మొలకెత్తి మంచి ఫలితాలను ఇచ్చిందన్నారు. అదే స్ఫూర్తితో రెండో విడత సీడ్ బాల్స్ లను ప్రతి ఎన్జీవో వాలంటీర్ల ఇంటి వద్ద తయారు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో ప్రతినిధులు భాగ్య లక్ష్మి, మౌనిక, పూజిత, నవనీత, పూజా, శ్రీనివాస్, అశ్విని, పలువురు పాల్గొన్నారు.

# తీజ్ పండగ లో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి,జూలై 28( లోకంతీరు ) : కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని సదాశివ నగర్ మండలం యాచారం గ్రామపంచాయతీ పరిధిలోని నాలుగు గ్రామ పంచాయతీల నిర్వహించిన తీజ్ పండగలో పాల్గొన్న బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు సదాశివ నగర్ బారాస మండల పార్టీ అధ్యక్షుడు బొలిపెల్లి మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోగు బండార్ కార్యక్రమం తో

3

లోకంతీరు

నిజామాబాద్
కామారెడ్డి

పేజి-3

నిజామాబాద్, కామారెడ్డి | సంపుటి : 06 | సోమవారం | 29-07-2024 | పేజీలు : 04 | వెల : 03.00

# నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం

( పేజి తరువాయి )

ఈ సందర్భంగా సిరిసిల్లలో నేత కార్మికులకు ఎదురవుతున్న ఇబ్బందులను అధిగమించేందుకు మల్లేష్ అనే వ్యక్తి "ఆసు యంత్రాన్ని" కనిపెట్టాడని దానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం ఇచ్చి పేటెంట్ సైతం ఇప్పించిందని గుర్తు చేశారు. అదేవిధంగా మల్లేష్ కనిపెట్టిన ఆసు యంత్రానికి జాతీయవ్యాప్తంగా గుర్తింపు ఇవ్వడంతో పాటు ఇప్పుడు అతను దేశంలోని ప్రముఖ సూక్ష్మ తరహా పారిశ్రామికవేత్తలలో ఒకరుగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహాన్ని అందించిందని అన్నారు. అదేవిధంగా రైతులకు రాత్రిపూట పాములు మరియు ఇతర కీటకాలతో ఏర్పడే ఇబ్బందులను అధిగమించేందుకు విద్యార్థులు ప్లాస్టిక్ పైపుతో ఒక ఆవిష్కరణను ఏర్పాటు చేశారని ప్లాస్టిక్ పైపులో ఒక వైబ్రేటర్ మరియు మరో లైటు చిన్న బ్యాటరీతో ఈ ఆవిష్కరణ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనిని రాత్రి పూట ఉపయోగించడం వల్ల పొలం గట్లపై వైబ్రేషన్ ఏర్పడి పాములు తేళ్లు ఇతర కీటకాలు రైతులకు కాటు వేయకుండా ఉంటాయని అదేవిధంగా వెలుతురు ఉ ఒడడం వల్ల రైతు ప్రయాణం సులభంగా సాగుతుందని గుర్తు చేశారు. ఇలాంటి ఆవిష్కరణలు ఏది ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని ఇందుకు ఈ ఆగస్టు మూడవ తేదీ లోపు తమ పేర్లు ఎంపీడీవో కార్యాలయంలో నమోదు చేసుకోవాలని సూచించారు. దీనికోసం ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వం వెబ్ పోర్టల్ ను ఏర్పాటు చేసిందని అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాలలో సంబంధిత వాల్ పేపర్స్ ఏర్పాటు చేసేలా అందరు సెక్రటరీలకు గోడ ప్రతులు పంపిణీ చేస్తున్నామని ఇందులో ఉన్న క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే అప్లికేషన్ వస్తుందని ఈ అప్లికేషన్ లో గ్రామస్తులు కనిపెట్టిన ఆవిష్కరణ యొక్క ఫోటోలు రెండు నిమిషాల వీడియోను అప్లోడ్ చేయవచ్చని తద్వారా వారిని ఆగస్టు 15 రోజు జిల్లా కేంద్రంలో కలెక్టర్ గారి ఆధ్వర్యంలో నిర్వహించే స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రత్యేక ప్రదర్శన శిబిరానికి ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. అందులో పాల్గొని ఉత్తమ ప్రదర్శన కనబరిచిన ఆవిష్కరణలకు రాష్ట్రస్థాయికి పంపడం జరుగుతుందని అక్కడ కూడా ఎంపిక అయితే వారికి పేటెంట్ ఇప్పించడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం రుణ సదుపాయం కల్పించి ప్రోత్సాహాన్ని అందిస్తుందని అన్నారు. కావున అన్ని స్థాయిల అధికారులు గ్రామాల్లో ఉన్న ఇన్నోవేటర్స్ ను గుర్తించి స్టార్టప్ లను, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించాలని, పూర్తి వివరాలకు ఎంపీడీవో గారి ద్వారా తమ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ సిబ్బందిని సంప్రదించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ , ఎంపీఓ, సూపరిండెంట్, ఏపీఎం, పంచాయతీ కార్యదర్శులు, ఐకెపి సిబ్బంది, ఉపాధి హామీ, వ్యవసాయ శాఖ, తదితర శాఖల సిబ్బంది, పాల్గొన్నారు

# మన భూమి మన హక్కు ...

## ఓట్లు మనవి సీట్లు వాల్లయ్...

( పేజి తరువాయి )

వర్గాలకు 90% పైన ఉన్నటువంటి వారికి రాజ్యాధికారం మన చేతిలో పెట్టుకొని అగ్రవర్ణాలకు ఓట్లు వేస్తే మరి మన పనుల కోసము వాళ్ళ దగ్గర చేయించాల్సిన అవసరం ఉండేది కాకపోయేది కదా అని ప్రశ్నించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుబంధు పథకంలో వేల కోట్ల కుంభకోణం జరిగిందని దానిని ప్రస్తుతం ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ వెంటనే పూర్తిగా సమీక్షించి ఈ యొక్క అభివృద్ధి పైన జరిగిన కుంభకోణంలో వేలకోట్లను తిరిగి జప్తు చేయాలని ఆ భగవంతుని ఆశీస్సులు డిమాండ్ చేశారు.




ప్రభుత్వాలు వేరైనా పరిపాలన ఒకటే విధంగా ఉఉంటుందని పేదల యొక్క ఆశయాలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంటుందని తెలియపరచారు. ఇప్పటికైనా అందరూ కలిసి రావాలని మీ యొక్క నాయకులను కాపాడుకోవాలని అబ్బ గోని అశోక్ గౌడ్ వారికి సూచనలు ఇచ్చారు. ఈ యొక్క భూ పోరాటంలో భాగంగా అందరూ కలిసి ఉద్యమం చేయాలని ఎవరికి భయపడే ప్రసక్తే లేదని , ఎలాంటి బెదిరింపులకు గాని పోలీస్ కేసులో గాని, ఇతర ప్రభుత్వ అధికారులకు గాని యొక్క భూ సదస్సు పైన ఎదురించి పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని తెలియజేశారు. అదేవిధంగా అన్ని రంగాలలో మేము మీకు అండగా ఉంటామని అబ్బ గోని అశోక్ గౌడ్ తెలియజేశారు. ఈ యొక్క భూ సదస్సుకు బహుజన లెఫ్ట్ ఫ్రంట్ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, విద్యార్థి నాయకులు, కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క సభలు విజయవంతం చేశారని అబ్బ గోని అశోక్ గౌడ్ కూడా తెలియజేశారు

# ఊర పండగ ఔన్నత్యాన్ని

## ఇందూరు సంస్కృతి సాంప్రదాయాలను అద్దం పట్టేలా

## ఆడియో ఆవిష్కరణ......

( పేజి తరువాయి )

అందించారు. ఈ పాటకు సర్వ సమాజ్ కమిటీ ఇందూరు సహకారంఅందించారు.

ఈ పాటను శనివారం సిర్ణ పల్లి గడిలో సర్వసమాజ్ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి బంటు రాజేశ్వర్, ఊర పండగ కన్వీనర్ రామ్మూర్తి గంగాధర్, కో- కన్వీనర్ ఆదే ప్రవీణ్, కోశాధికారి పట్వారి కిషన్, నాయకులు నరాల రత్నాకర్, బాలకిషన్, స్వామి యాదవ్, లక్ష్మీనారాయణ, కళాకారులు ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్వ సమాజ్ అధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ఆనాడు సిర్ణపల్లి సంస్థానాధిషురాలు శీలం జానకీ బాయి ప్రజలను ప్లేగు వ్యాధి, గత్తర నుంచి కాపాడేందుకు ప్రజల సహకారంతో పండగను నిర్వహించడం జరిగిందని, ఊర పండగ చరిత్రను అందరికీ అర్థమయ్యే రీతిలో పాటను రచించి పాడిన కర్క రమేష్ కు సర్వ సమాజ్, నిజామాబాద్ ప్రజల పక్షాన అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. పండగ విశిష్టతను అమ్మవార్ల ప్రాముఖ్యతను తెలుపుతూ, ఈ పాటను రక్తి కట్టించడం జరిగిందన్నారు. ఈ పాటలో రమేష్ తో పాటు మహేందర్, చిట్టి బాబు, సాయిలు, గణేష్, గోపాల్ చక్కటి సహకారం అందించారన్నారు. ఈ పాటను ప్రతి ఒక్కరూ విని ఊర పండుగ విశిష్టతను తెలుసుకోవాలన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆనాడు పాటలు పాడి మెప్పించి, ఈరోజు ఇందూరు ప్రాముఖ్యతను నలుగు దిశల ప్రసరించేలా పాటలు పాడడం సంతోషకరమన్నారు. భవిష్యత్తులో మరెన్నో పాటలు పాడాలని కోరుకుంటున్నామన్నారు.

ప్రధాన కార్యదర్శి బంటు రాజేశ్వర్, ఊర పండగ కన్వీనర్ రామ్మూర్తి గంగాధర్, కో. కన్వీనర్ అదే పవీణ్ మాట్లాడుతూ.. ఇందూరు ఊర పండగ పాటను చక్కగా పాడి, ప్రజలందరికీ పండగ గొప్ప తనాన్ని తెలిసేలా చూపిస్తూ, అమ్మవార్లను కొలుస్తూ పాట రాయడం బాగుందని అన్నారు. ఈ పాట తో

# చికోటి ప్రవీణ్ పై

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

- లంబాడా హక్కుల పోరాట సమితి

కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మనావత్ గణేష్ నాయక్ డిమాండ్



కామారెడ్డి జిల్లా, జూలై 28 ( లోకంతీరు ) : పూలే అంబేద్కర్ వారసుడు దళిత బహుజన మేధావి, బడుగు బలహీన వర్గాల కోసం అను నిత్యం బహుజన సమాజం కోసం పోరాడుతున్న హైకోర్టు అడ్వకేట్ డాక్టర్ కదిరీ కృష్ణ పై పెట్టిన పోలీస్ కేసును వాపసు తీసుకోవాలని లంబాడా హక్కుల పోరాట సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మనావత్ గణేష్ నాయక్ కోరారు. బెదిరింపులకు పాల్పడుతున్న చికోటి ప్రవీణ్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆదివారం జిల్లా కేంద్రంలో పత్రిక ప్రకటలో డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా ధర్నా రాస్తారోకో చేస్తామని హెచ్చరించారు.

# ఓ రైతు తీవ్ర ఆవేదన

## రుణమాఫీ కాకపోవడం

ఎడపల్లి , జూలై 28 ( లోకంతీరు ) : కామారెడ్డి జిల్లా ఎడపల్లి మండలము లోని మంగళ్ పాడు గ్రామానికి చెందిన రైతు పెద్దులు, అతని భార్య గంగామణి ఎడపల్లి సొసైటీ డిసిసిబి బోధన్ బ్రాంచ్ బ్యాంక్ లో క్రాప్ లోను తీసుకున్నాడు. ప్రభుత్వం ప్రకటించిన లక్ష లోపు రుణమాఫీ పై బ్యాంకుకు వెళ్లి అధికారులను తన రుణమాఫీ అడగగా, రుణమాఫీ కాలేదని అధికారులు బదిలీ ఇవ్వడంతో ఎందుకు కాలేదని అడుగగా, తన ఖాతా నుండి గట్కా చిన్న సాయిలు అనే వ్యక్తి 1,20,000 రూపాయులు తీసుకున్నట్లుగా చూపెట్టడంతో అవాక్కయ్యాడు. శనివారం పత్రికముకంగా రైతు పెద్దులు మాట్లాడారు. ఇట్టి విషయంపై ఎడపల్లి సొసైటీ కార్యదర్శి రాజారామ్ ను వివరణ కోరగా నిజామాబాద్ డిసిసిబి బ్రాంచ్ ఆఫీస్ లో కొన్ని సాంకేతిక కారణాల వలన, లిస్టు అలా చూపించిందని, నాలుగు రోజుల్లో సమస్యను పరిష్కరించి, ఆ లిస్టును మాడిఫై చేసి, లోన్ మాఫీ అయ్యేటట్టుగా చేస్తామని తెలపడంతో రైతు అధికారులను లేదా సాంకేతికతను తప్పుపట్టాల అర్థం కాలేక ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కావున నా రుణమాఫీ డబ్బులు, నా ఖాతాలో వచ్చే విధంగా,సత్వరమే న్యాయం చేయాలని అధికారులను ఆయన కోరారు.



( పేజి తరువాయి ) **తీజ్ పండగ లో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు**

పాటు కన్నెపిల్లలు గోధుమ మొలకలను ఎత్తుకొని పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించారు. గిరిజన ఆరాధ్య దేవుడైన జగదంబ మాతకు సేవాలాల్ మహారాజ్ కి రామారావు మహారాజ్ కి జై అనుకుంటా పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో , యాచారం మాజీ సర్పంచ్ లతా రమేష్ గిరిజన నాయకులు మంగ్యా నాయక్ లచ్చిరాం నాయక్ బాబ్యా నాయక్ బలరాం నాయక్ రమేష్ పంతులు తోపాటు గిరిజన తండాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# అమ్మ తల్లి..చల్లంగా చూడు..!

- ఘనంగా బోనాలు
- బోనాల పండు గలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే
- ఆకట్టుకున్న పోతరాజు విన్యాసాలు



కామారెడ్డి జిల్లా, జూలై 28 ( లోకంతీరు ) : కామారెడ్డి పట్టణంలో ఆదివారం బోనాల పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని పలు కాలనీలో శ్రీశ్రీశ్రీ ముత్యాల పోచమ్మ భక్తులు బోనమెత్తారు. బోనాల ఊరేగింపు కార్యక్రమంలో ఎల్లారెడ్డి స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్ పాల్గొన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పోచమ్మ తల్లి చల్లంగా చూడాలని ఎమ్మెల్యే ఎంపీ అమ్మవారిని మొక్కుకున్నారు. ఎల్లారెడ్డి మున్సిపల్ మాజీ కుడుముల ఫలహారం బండిని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్, ఎంపీ సురేష్ శెట్కార్ ఫలహారం

4

లోకంతీరు

నిజామాబాద్ కామారెడ్డి

పేజి-4

నిజామాబాద్, కామారెడ్డి | సంపుటి : 06 | సోమవారం | 29-07-2024 | పేజీలు : 04 | వెల : 03.00


# అమ్మ తల్లి..చల్లంగా చూడు..!

( పేజ తరువాయి )







బండిని ప్రారంభించారు. ఆషాడం మాసంలో ఆరాధ్య దైవమైన శ్రీశ్రీ ముత్యాల పోచమ్మ తల్లికి ఘనంగా బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలని వేడుకొన్నారు. ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో నడవాలని అన్నారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి ఎంతో నియమనిష్టలతో మహిళలు భక్తి భావంతో బోనాలను తలపై ఎత్తుకొని సాయంత్రం ఆలయాలకు బయలు దేరారు. చిన్న పెద్ద అంతా కలిసికట్టుగా పోచమ్మ తల్లికి బోనం సమర్పించేందుకు తరలి రావడంతో ఎల్లారెడ్డి పట్టణం జనంతో నిండిపోయాయి. ఆశేష భక్తజనంతో పోచమ్మ తల్లి నామస్మరణంతో మార్మోగయి. అనంతరం పోతరాజు విన్యాసాలు భక్తులకు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కుదుముల సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా,పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, మాజీ జెడ్పిటిసి ఉషా గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నాగం గోపికృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు సంతోష్ నాయక్, నాయకులు ఆరీష్, శ్రీనివాస్ రెడ్డి, మంచిర్యాల విద్యాసాగర్,నాగం శ్రీనివాస్, సాయిబాబా గౌడ్, అజ్మీర నాగేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ కాలనీ లో ఘనంగా బోనాల పండగ..

## - బోనమెత్తిన ఎమ్మెల్యే పోచారం, ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజ్.



**కామారెడ్డి జిల్లా, జూలై 28 ( లోకంతీరు ) :** బాన్సువాడ పట్టణంలోని జర్నలిస్ట్ కాలనీలో జరిగిన బోనాల పండుగలో మాజీ శాసన సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి మరియు రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డబల్ బెడ్ రూమ్ లో ఉన్నా అమ్మవార్లకు బోనం సమర్పించి, ప్రజలంతా పంట పోలాలతో, సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని అన్నారు. అనంతరం చిన్నారులతో సరదాగా ముచ్చటిస్తూ సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లు సుధాకర్ గౌడ్, సుభాష్, నరేష్, రాజేశ్వర్ రెడ్డి, అరుణ్ రెడ్డి, సుధీర్ మరియు నాయకులు దుద్దాల అంజిరెడ్డి, ఎజాజ్, వెంకట్, కాలనీ వాసులు, స్థానికులు పాల్గొన్నారు.

## "మిమ్మల్ని ఇతరులతో పోల్చుకోవడం మామూలే!" -సమంత

**( లోకంతీరు ):** మయోసైటిస్‌తో బాధపడుతూ విదేశాల్లో చికిత్స పొందుతూ సుదీర్ఘ విరామం తర్వాత నటి సమంత గత ఏడాది మళ్లీ సినిమాల్లో నటించింది. విజయ్ దేవరకొండతో ఆమె నటించిన 'కుషి' సినిమా బాగా నచ్చింది. దీని తరువాత, ఆమె ఇంగ్లీష్ వెబ్ సిరీస్ 'సిటాడెల్' యొక్క హిందీ స్పిన్ ఆఫ్ వెర్షన్‌లో నటించింది మరియు ఏ చిత్రానికి కమిట్ అవ్వకుండా కొంతకాలం విరామం తీసుకుంటున్నట్లు తెలిపింది. ఇప్పుడు, ఆమె రిటైర్మెంట్ నుండి తిరిగి వచ్చి కొన్ని చిత్రాలకు కమిట్ అయ్యింది మరియు తన కెరీర్ను పునఃప్రారంభించాడు. IMDbయొక్క 100 మంది ప్రముఖుల జాబితాలో ఆమె 13వ స్థానంలో ఉన్నాడు. పలువురు సమంతకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ విషయమై సమంత మాట్లాడుతూ.. "నాకు ఇతరుల జీవితాలే స్ఫూర్తి.. అన్ని వర్గాల వారు తమను ఇతరులతో పోల్చుకోవడం మామూలే.ఎదుటివారి విజయాలను చూసి మనం కూడా వారిలా ముందుకు సాగేందుకు కృషి చేయాలని భావిస్తున్నాను. IMDb యొక్క 100 మంది ప్రముఖుల జాబితాలో 13వ ర్యాంక్‌ను పొందడం సంతోషంగా ఉంది.మంచి సినిమాల్లో నటించేందుకు ఆఫర్లు వస్తున్నాయి. ఇక నుంచి ఇంకా కష్టపడి పని చేస్తాను" అని నమ్మకంగా చెప్పాడు.

# జైపాల్ రెడ్డి విగ్రహావిష్కరణ సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగం

( పేజ తరువాయి )






- ఆగస్టు 1న యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి శంకుస్థాపన
- కల్వకుర్తిలో 100 పడకల ఆస్పత్రి, ఆర్ అండ్ బీ రోడ్లు, గెస్ట్ హౌస్ నిర్మాణం కోసం నిధులు మంజూరు
- ఈ నెలాఖరులోగా రూ. 1.50 లక్షలలోపు రుణాను మాఫీ

**హైదరాబాద్ , జులై 28 ( లోకంతీరు ) :** సీఎం రేవంత్ రెడ్డి పంచాయతీ ఎన్నికలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'నాయకుల ఎన్నికలు అయిపోయాయి. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో నాయకులు పోటీ పడతారు.గెలుస్తారు. కార్యకర్తలు వారి గెలుపు కోసం అహర్నిషలు కష్టపడతారు. ఇక త్వరలోనే గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఇవి కార్యకర్తల ఎన్నికలు. ఈ ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు పోటీ పడుతారు. సాధారణంగా నాయకుల గెలుపు కోసం పని చేసే కార్యకర్తలను ఆ తర్వాత నాయకులు మరిచిపోతూ ఉంటారు. కానీ, మేం అలాకాదు, పంచాయతీ ఎన్నికల్లో మా కార్యకర్తలను తప్పకుండా గెలిపించుకుంటాం. వారిని గెలిపించే బాధ్యతను మేం తీసుకుంటాం. కార్యకర్తలారా గ్రామ పంచాయతీ ఎన్నికలకు సిద్ధం కండి. బీఆర్ఎస్‌లో అధికారం కోల్పోయిన బాధ ఇంకా స్పష్టంగా కనిపిస్తుంది. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు వారికి అవకాశం ఇవ్వరు' అంటూ రేవంత్ రెడ్డి కామెంట్ చేశారు. కల్వకుర్తిలో సూదిని జైపాల్ రెడ్డి విగ్రహావిష్కరణ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి గొప్పతనాన్ని వివరించి, కల్వకుర్తికి వరాలు ప్రకటించారుఢిల్లీకి రాజైనా తల్లికి కొడుకే అన్నట్టుగా.. తాను ఎంత ఎత్తుకు ఎదిగినా.. ఏ హోదా అనుభవిస్తున్నా నల్లమల్ల బిడ్డనే అని, కల్వకుర్తి ప్రజల సోదరుడినే అంటూ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జైపాల్ రెడ్డి ఎన్నో పదవులు చేపట్టారని, వాటిని సమర్థవంతంగా నిర్వహించి పదవులకే వన్నె తెచ్చారని వివరించారు. ఆయన నమ్మిన సిద్ధాంతం కొరకు చివరి దాకా నిలబడ్డాడని తెలిపారు. పార్టీలు మారలేదని స్పష్టం చేశారు. రాజకీయాల్లో విలువలకు ప్రాధాన్యమిచ్చారని వివరించారు.

2014లో తెలంగాణ సిద్ధించిన తర్వాత కాంగ్రెస్ ఎందుకు అధికారంలోకి రాలేకపోయిందనే కాంగ్రెస్ పెద్దల ప్రశ్నలకు తాను సమాధానం చెప్పానని సీఎం రేవంత్ రెడ్డి వివరిస్తూ.. ఆ రోజు కాంగ్రెస్ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చింది కానీ, ఆ రాష్ట్రాన్ని పాలించే కాంగ్రెస్ నాయకుడి పేరును ప్రకటించలేదని చెప్పారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కాంగ్రెస్‌ను గెలిపిస్తే ఫలానా కాంగ్రెస్ నాయకుడిని సీఎంగా చేస్తామని చెప్పి ఉంటే కాంగ్రెస్సే తప్పకుండా గెలిచి ఉండేదని వివరించినట్టు తెలిపారు. వాస్తవానికి అప్పుడు జైపాల్ రెడ్డి సీఎం అభ్యర్థిగా ఉండాల్సిందని, అలా చేయనందుకు పార్టీ నష్టపోయిందని అభిప్రాయపడ్డారు. జైపాల్ రెడ్డి సూచన మేరకే అప్పటి స్పీకర్ మీరా కుమారి తలుపులు మూసి, లైవ్ కట్ చేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సహకరించారని చెప్పారు. కానీ, ఆ తర్వాత ఆశించిన ఫలితాలు రాలేవని పేర్కొన్నారు. ఆనాడు కల్వకుర్తి నుంచి తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యే అవకాశం చేజారిందని ఆనాడు జైపాల్ రెడ్డి బాధపడ్డారని రేవంత్ రెడ్డి తెలిపారు. ఇప్పుడు తాను ఈ ఉమ్మడి మహబూబ్ నగర్ నుంచి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టానని వివరించారుకాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదని, ఇప్పుడు కల్వకుర్తి ప్రజలకు హామీ ఇస్తున్నదని సీఎం రేవంత్ రెడ్డి చెబుతూ.. కల్వకుర్తిలో 100 పడకల ఆస్పత్రి, ఆర్ అండ్ బీ రోడ్లు, గెస్ట్ హౌస్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తున్నామని వివరించారు. మాడుగుల మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు మెరుగుపరచడానికి రూ. 10 కోట్లు కేటాయిస్తున్నామని తెలిపారు. తాను చదువుకున్న కాంద్ర పాఠశాలకు రూ. 5 కోట్లు కేటాయించి అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ముచ్చెర్ల ప్రాంతంలో ఆగస్టు 1న యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి శంకుస్థాపన చేస్తామని చెప్పారు.నియోజకవర్గంలో అన్ని గ్రామాల పంచాయతీల నుంచి మండల కేంద్రాలకు రోడ్లు నిర్మిస్తామని, కల్వకుర్తి నుంచి హైదరాబాద్‌కు నాలుగు లైన్ల రహదారిని నిర్మిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. మాఫీలు చేసి రైతుల రుణాన్ని తీర్చుకుంటున్నామని వివరించారు. ఈ నెలాఖరులోగా రూ. 1.50 లక్షలలోపు రుణాను మాఫీ చేస్తామని, వచ్చే నెలలో రూ. 2 లక్షల రుణాలను మాఫీ చేస్తామని చెప్పారు. ఆ తర్వాత నాగర్ కర్నూల్ జిల్లా కొత్రా చౌరస్తాలో మాజీ కేంద్రమంత్రి, ఉత్తమ పార్లమెంటేరియన్ స్వర్గీయ సూదిని జైపాల్ రెడ్డి కాంస్య విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు.

# లక్షల శ్లోకాలు గల మహాభారత సారాంశం... తొమ్మిది వాక్యాలలో..

మీరు ఏ మతస్తులు అయినా, స్త్రీ లేక పురుషుడు అయినా, బీదా ధనిక అయినా ఏ ప్రాంతం వారైనా సరే..

ఆణిముత్యాలు వంటి ఈ తొమ్మిది వాక్యాలలో మహాభారత సారాంశం తెలుసుకోండి.

1.మీ పిల్లల అంతులేని వాంఛలు, గొంతెమ్మ కోరికలు తీర్చుకుంటూ పోతే కాలక్రమేణా వారు అదుపు తప్పి,మీ ఆధీనంలోంచి దూరం అవుతారు..వారి ఆధీనంలో కి మీరు వెళ్తారు ఉదా "కౌరవులు."

2.నువ్వు ఎంత బలవంతుడు అయినా,ఎంత శక్తివంతమైన ఆయుధాలు కలిగి ఉన్నప్పటికీ..ఎన్నో నైపుణ్యాలు కలిగినప్పటికీ.. వాటిని అధర్మం కోసం వినియోగిస్తే..అవి నిరుపయోగమవుతాయి. ఉదా: కర్ణుడు

3.యోగ్యత తెలుసుకోకుండా పుత్ర వాత్సల్యం తో అనర్హునికి అపారమైన జ్ఞానాన్ని అందిస్తే వినాశం జరుగుతుంది.

5.సంపద, శక్తి, అధికారం మరియు తనను బలపరిచే వారి సమస్తము దురహంకారం తో అధర్మం గా వినియోగిస్తే వినాశం జరుగుతుంది. "దుర్యోధనుడు "

6.స్వార్ధపరుడు, రాగద్వేషాలు గలవాడు,గర్విష్టి, జ్ఞానం కలిగిన వాడు అయినా తనవారి పట్ల వల్లమాలిన అభిమానం గల అంధునికి రాజ్యాధికారం ఇస్తే వినాశం జరుగుతుంది. ఉదా: ధృతరాష్ట్రుడు

7.తెలివితేటలకి ధర్మం, సుజ్ఞానం తోడైతే విజయం తప్పక లభిస్తుంది. ఉదా: అర్జునుడు.

8.మోసం,కపటం, జిత్తులమారి ఆలోచనలు అన్ని వేళలా చెల్లవు. ఉదా: శకుని

9.నీవు నైతిక విలువలు పాటిస్తూ, సక్రమ మార్గంలో ప్రయాణం చేస్తూ నీ ధర్మం నువ్వు చేస్తూ ఉంటే ఏ శక్తీ నీకు హానిచేయదు.